పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో డ్వాక్రా మహిళలకు రుణాలను అందజేస్తున్న గవర్నర్ తమిళి సై

కందుకూరు, డిసెంబర్ 21: కేంద్ర ప్రవృద్ధిలో ముందుండాలని రాష్ట్ర గవర్నర్ డాక్టరు తమిళి సై సౌదరరాజన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పతకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆమె చెప్పారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2047వ సంవత్సరం నాటికి ప్రపంచ దేశాల కంటే దేశం అభివృద్ధి చెందాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. తాను ఇక్కడికి రావడం అందరిని కలువడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని వివరించారు. ఆమె క్యాలెండ్‌ను ఆవిష్కరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు తమ అభిప్రాయాలను తెలియపరిచారు. పొదుపు సంఘాలకు రుణాల ప్రొసీడింగ్‌ను అందజేశారు. ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య బీమా కార్డులను అందజేశారు.అనంతరం డ్రోన్స్ ప్రారంభించి పనితీరును పరిశీలించారు.అంతకు ముందు ప్రజల చేత సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరు భారతి హోలీకేరి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజరు ప్రసాద్ ఎంపీపీ మంద జ్యోతి పాండు. జడ్పీటీసీ బోక్కా జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి, సర్పంచ్ బ్రహ్మణ పల్లి జ్యోతి శేఖర్ గుప్తా, ఎంపీటీసీ కాకి రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకి రాములు, ఢిల్లి శ్రీధర్, కాకి రవి, నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, సుదర్శన్‌రెడ్డి. అవోక్‌గౌడ్.వైఎస్ ఎంపీపీ శమంత ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి, జిల్లా అదికారులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 25న జరిగే అయప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమానికి రావాలని సోషల్ మీడియా వారియర్ కొండురు గౌతమి నరేష్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎంపీటీసీ నడికూడి రమేశ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాడమోని ప్రభాకర్, కాట్రావత్ దేవ్లానాయక్, అంగోతు పాండు నాయక్, జగన్, అర్జున్, యాదయ్య, కిరణ్ పాల్గొన్నారు.

– మహేశ్వరం, డిసెంబర్ 21

గుడిసెవాసుల పునరావాసానికి కృషి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బాధితులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్/హయత్‌నగర్, డిసెంబర్ 21 : హయత్‌నగర్‌లోని రేడియో స్టేషన్ వద్ద జాతీయ రహదారి పక్కన నివాసముంటున్న గుడిసెవాసులకు పునరావాసం కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం హయత్‌నగర్ లోని రేడియో స్టేషన్ వద్ద నేషనల్ హైవే విస్తరణలో భాగంగా తొలగించిన కొన్ని గుడిసెలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఆటోనగర్ క్రీడా ప్రహరీని ఆనుకొని గుడిసెవాసులు విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు లేకుండా జీవనం సాగించారని తెలిపారు. అదే స్థలంలో అంతర్జాతీయ బస్ టెర్మినల్ ప్రతిపాదనలో భాగంగా అక్కడి నుంచి హయత్‌నగర్ రేడియో స్టేషన్ వద్దకు తరలించారని తెలిపారు. బాధిత గుడిసెవాసులకు కరెంట్ మీటర్లు, తాగునీరు, డ్రైనేజీ, మూత్రశాలలు, స్ట్రీట్ లైట్లు, వీధి వ్యాపారుల లైసెన్స్ వంటి సౌకర్యాలు కల్పించామని వివరించారు. గుడిసెలను అధికారులు తొలగించారని తెలుసుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో సమావేశం వాయిదా పడిందన్నారు. మరోసారి కలెక్టర్‌తో చర్చించి గుడిసెలను మరొక చోట పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలువాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు మందుల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు పరికరాలు పంపిణీ

దివ్యాంగులకు పరికరాలు అందజేస్తున్న ఎస్ఐ నరసింహా, ఫౌండేషన్ సభ్యులు

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శ్రీభవాని దివ్యాంగుల సేవా ఫౌండేషన్ డాక్టర్ కందికంటి వెంకన్న ఆధ్వర్యంలో హయత్‌నగర్ మండల కార్యాలయ ఆవరణంలో దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. గురువారం హయత్‌నగర్ మండల కార్యాలయం ఆవరణలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ నరసింహ, ఎంపీడీవో నల్లగొండ శ్రీనన్న, డాక్టర్ నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు పూల నాగరాజు పాల్గొన్నారు.

– హయత్‌నగర్, డిసెంబర్ 21

లింక్ రోడ్డులో వెలిసిన నిర్మాణాల కూల్చివేత

కాలనీలకు వెళ్లే లింక్ రోడ్డులో వెలిసిన నిర్మాణాలను కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

మన్సూరాబాద్, డిసెంబర్ 21: మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఎల్లారెడ్డికాలనీ, పవనగిరికాలనీ, లక్ష్మీ భవాని కాలనీలకు వెళ్లే లింకు రోడ్లు కబ్జాకు గురవుతున్న విషయాన్ని కాలనీల వాసులు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా... బుధవారం సదరు ప్రాంతంలో పర్యటించి సమస్యను స్వయంగా పరిశీలించారు. లింక్ రోడ్డు కబ్జాకు గురవుతున్న విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు లింక్ రోడ్డులో నిర్మించిన ఆక్రమణలను జేసీబీ సాయంతో తొలగించారు.

గ్యాస్ కేవైసీ అప్డేట్‌కు బారులు తీరిన జనం

మహేశ్వరం, డిసెంబర్ 21: కేవైసీ అప్డేట్ కోసం మహేశ్వరంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు గత కొన్ని రోజులుగా బారులు తీరుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రెండు నెలల సమయం ఉందని చెప్పినా పట్టించుకొని ప్రజలు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల సర్వర్ పనిచేయకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ మహేంద్ర కుమార్‌రెడ్డి

కందుకూరు, డిసెంబర్ 21 : గ్రామాణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టరు మహేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. కందుకూరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని భూ లక్ష్మీ ఆసుపత్రిలో ఉచితంగా కీళ్ల నొప్పులు, న్యూరో వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను తలెత్తకుండా ఉచితం వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, అధ్యక్షులు తాళ్ల అంజయ్య, బైరు కొండల్‌రెడ్డి, టంకరి కేశవరెడ్డి, సురుసాని వెంకటరంగారెడ్డి, గంట రాంరెడ్డి, కోశాధికారి రామన్‌బాబు, దేశం సత్తిరెడ్డి, దేశం మోహన్‌రెడ్డి, అజీజ్ ఆసుపత్రి సిబ్బంది శామ్యూల్, శ్రీనివాస్, శ్రీకాంత్, సుదీర్‌లు పాల్గొన్నారు.

కాలుష్యం ఆరోగ్యానికి హానికరం

బడంగ్‌పేట, డిసెంబర్ 21:కాలుష్యం సమాజానికి, ఆరోగ్యానికి హానికరమని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రిక్ వాహనాలతో నాదర్‌గుల్ నుంచి బడంగ్‌పేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్, ఎకో క్లబ్ సభ్యులు, విద్యార్థులు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my clients intended to purchase the open Land to an extent of 0-12 1/2 gts in Sy.No. 468/3/ఇ2/1/1/1/2 situated at Nadergul Village, Balapur Mandal from it is lawful Owner and possessor Sri Tuniki Goverdhan Chary, S/o. Tuniki Sudharshan Chary, R/o. Nadergul Village and Another extent of 0.05 gts, in Sy.No. 468/3/ఇ2/2/2, situated at Nadergul Village, Balapur Mandal, R.R.District, from its lawful Owner and possessor Sri.Bodige Kistaiah, S/o. Sattaiah, R/o. Nadergul Village, Balapur Mandal, R.R.District,.

My Client has paid advance amount in this regard for the purchase of the above said property to get registered Sale deed, if any persons having any right, interest claim over the above said property they may contact with the undersigned within seven (7) days from the date of this Publication with relevant documents, otherwise my client shall complete the Sale transaction and all the objections or claims received thereafter shall not be entertained and shall be deemed to have been waived.

Sd/- B.Srinivasulu
Jamuna Tiwari, Asma Begum
Advocates
Flat No. 211, Sanotsh Plaza Apartments,Nagarjuna Sagar Road, Vijayanagar Colony, Saidabad, Hyderabad-500059
Cell No: 9849097394

మురుగు పరుగు..

ఎల్బీనగర్‌లోని మారుతీనగర్ కాలనీలోని రోడ్డు నంబర్.12బీలో గత కొన్నిరోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లుతూ రోడ్లపై పరుగెడుతున్నది. దీంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు పారుతుండటంతో దుర్గంధం వెదజల్లుతున్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీకి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించం

బడంగ్‌పేట, డిసెంబర్ 21: ప్రభుత్వ భూములను ఎవరూ కబ్జా చేసినా ఉపేక్షించబోమని తాసీల్దార్ మాధవిరెడ్డి హెచ్చరించారు. బాలాపూర్ మండల పరిధిలోని మామిడిపల్లి రెవెన్యూ పరిధిలోని 99/1లో అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఇండ్లను తాసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. ప్రభుత్వం గతంలో హౌసింగ్ బోర్డుకు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలియడంతో కూల్చివేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. దాదాపుగా 20గంటల భూములు నిర్మాణాలు వెలిశాయని, ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు. ఆ స్థలంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. మల్లాపూర్ రెవెన్యూ పరిధిలోని 23 సర్వే నంబర్‌లో ఉన్న సుద్దమోని కుంటలో రాత్రికి రాత్రి మట్టి పోసి కబ్జా చేస్తున్నట్లు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. సుద్దమోని కుంటను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. బాలాపూర్ మండల పరిధిలో కబ్జాలు అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దశలవారీగా ఆక్రమణలను తొలగించడం జరిగుతుందన్నారు. ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ స్థలాలను పరిరక్షిస్తామన్నారు.

రేషన్ బియ్యం కొంటే రైస్ మిల్లులు సీజ్ చేస్తాం

కందుకూరు, డిసెంబర్ 21 : రైస్ మిల్లుల యజమానులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే మిల్లులను సీజ్ చేస్తామని ఎన్‌ఫోర్సుమెంట్ డిప్యూటీ తహసీల్దార్ రఘునందన్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో గల రైస్ మిల్లులో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసే విధంగా వడ్లను బియ్యం కోసం పట్టించే రైతుల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలని కోరారు. రేష్ షాపుల ద్వారా బియ్యం కొనుగోలు చేసి మధ్యవర్తుల ద్వారా ఆ బియ్యాని రైస్ మిల్లు యజమానులు కొనుగోలు చేసినట్లు రుజువు అయినట్లయితే ఆ రైస్ మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు.

వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక పూజలు

మహేశ్వరం, డిసెంబర్ 21: ఈ నెల 23న మండల పరిధిలోని శ్రీ నగర్‌లో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం ఆధ్వర్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు శేషం జగన్నాథాచార్యులు, శ్రీనివాసా చార్యులు తెలిపారు. ధనుర్మాస వ్రత సందర్భంగా డిసెంబర్ తేది 17 నుండి జనవరి 14 ఆదివారం వరకు ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు తిరుప్పావై పారాయణం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని వారు ఒక ప్రకటనలో తెలిపారు.